JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । గురువారం 19-02-2026
Medchal - Malkajgiri । Thursday 19-02-2026
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 264
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 264 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com




- మార్చి చివరి నాటికి లబ్ధిదారుల ఎంపిక
- అసంపూర్తి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి చర్యలు
- యుద్ధప్రాతిపదికన లబ్ధిదారుల ఎంపిక
- ఆర్,ఆర్, ఆర్, - ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ
- క్యూర్ పరిధిలో హౌసింగ్ పాలసీపై అధికారులతో
- మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ సమీక్ష

# క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 18 :**

హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి వచ్చే మార్చి చివరినాటికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని ప్రకటించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు, మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమీషనర్లు పాల్గొన్నారు. పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు

...మిగతాది 2 లో

## చైనా +1 ప్రత్యామ్నాయంగా తెలంగాణను
# నిలబెట్టడమే లక్ష్యం




- 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- సుస్థిర పట్టణాభివృద్ధిలో హైదరాబాద్ నగరాన్ని దేశానికే ఒక నమూనా.. సీఎం రేవంత్ రెడ్డి


**జయభేరి, ముంబాయి :**

తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ ను కాలుష్యరహిత గ్రీన్, నెట్ జీరో సేవల కేంద్రంగా అభివృద్ధి చేసి, సుస్థిర పట్టణాభివృద్ధిలో హైదరాబాద్ నగరాన్ని దేశానికే ఒక నమూనాగా నిలబెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. కార్బన్ ఫుట్ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని, రాబోయే ఐదేళ్లలో తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో కాలుష్య కారక పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. ముంబైలోని జియో కన్వెన్షన్ సెంటర్లో జరిగిన "ముంబై క్లైమెట్ వీక్" సదస్సులో నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్గా సుమన్ బేరీ, ఇతర అతిథులతో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. నగరాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణమైన విధానాలపై ముఖ్యమంత్రి తెలంగాణ దృక్పథాన్ని వివరించారు. గ్రీన్ ఎనర్జీ ప్రపంచ పరిరక్షణకు లాభదాయకమని, తెలంగాణలో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నామని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలోనూ గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రస్తుత అభివృద్ధి వ్యూహంలో తయారీ రంగం, పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత్వం కీలకంగా మారాయన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్యాలను ప్రస్తావిస్తూ, రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుండి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తామన్నారు. భవిష్యత్ అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయని చెప్పారు. ఫ్యూర్ ప్రాంతాన్ని దేశంలోనే అతి పెద్ద తయారీ కేంద్రంగా అభివృద్ధి చేసి "చైనా +1" ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ తయారీ వృద్ధి గ్రీన్ ఎనర్జీ ఆధారంగా సాగుతుందని స్పష్టం చేశారు.

...మిగతాది 2 లో

## పరిషత్ ఎన్నికల
# నోటిఫికేషన్

- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం తెలంగాణ సర్కార్ సమాయత్తం అవుతోంది



**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 18 :**

తెలంగాణలో పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు పూర్తి కావడంతో ఇప్పుడు అందరి దృష్టి పరిషత్ ఎన్నికలపై పడింది. ఈ క్రమంలోనే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం తెలంగాణ సర్కార్ సమాయత్తం అవుతోంది. దీంతోపాటు జీహెచ్ఎంసీ ఎన్నికలు, రాష్ట్ర బడ్జెట్‌కు సంబంధించి చర్చించేందుకు ఈనెల 23న తెలంగాణ కేబినెట్ భేటీ జరగనుంది. ఈ మంత్రివర్గ సమావేశం తర్వాత.. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై ఒక క్లారిటీ రానుందని తెలుస్తోంది.రాష్ట్రంలో మరో ఎన్నికలకు రంగం సిద్ధం అవుతోంది.


## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- మొత్తం 37 స్థానాలకు మార్చి 16న ఎన్నికలు

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 :**

రాజ్యసభ ఎన్నికలకు నగారా మోగింది. త్వరలో ఖాళీ కానున్న రాజ్యసభ స్థానాలకు షెడ్యూల్ బుధవారం విడుదల అయింది. తెలంగాణ నుంచి 2 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. మొత్తం 10 రాష్ట్రాల్లో ఖాళీ కాబోతున్న రాజ్యసభ స్థానాలకు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 26న ఈ రాజ్యసభ ఖాళీ కానున్న స్థానాలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 16న పోలింగ్ నిర్వహించనున్నట్లు భారత ఎన్నికల సంఘం వెల్లడించింది.

...మిగతాది 2 లో



# మైనర్ బాలికపై అత్యాచారం

- ఆపై హత్య..! కట్ చేస్తే.. తెల్లారి చెరువులో డెడ్‌బాడీగా..

**- జయభేరి, తిరుపతి, ఫిబ్రవరి 18 :**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన అన్నమయ్య జిల్లా మదనపల్లె బాలిక హత్యాచారం కేసు నిందితుడు కులవర్ధన్ మృతి చెందాడు. కరంబలకోట మండలం కనసానివారిపల్లె చెరువులో అతని మృతదేహం కనిపించింది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు డెడ్‌బాడీని మదనపల్లెకు తరలిస్తున్నారురాష్ట్రాల్లో సంచలనం రేపిన అన్నమయ్య జిల్లా మదనపల్లె బాలిక హత్యాచారం కేసు నిందితుడు కులవర్ధన్ మృతి చెందాడు. కరంబలకోట మండలం కనసానివారిపల్లె చెరువులో అతని మృతదేహం కనిపించింది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు డెడ్‌బాడీని మదనపల్లెకు తరలిస్తున్నారు. నిన్న హత్యాచారం అనంతరం నిందితుడు పరారైనట్టు పోలీసులు చెప్పారు. ఈ క్రమంలోనే కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నట్టు అనుమానిస్తున్నారు. అటు నీరుగట్టువారిపల్లిలోని కులవర్ధన్ ఇంటి దగ్గర పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అటు మరికాసేపట్లో హత్యకు గురైన చిన్నారి డెడ్ బాడీకి అంత్యక్రియలు జరగనున్నారు. స్వగ్రామం వీరబల్లి మండలంలో అంత్యక్రియలు చేయనున్నారు.అన్నమయ్య జిల్లా మదనపల్లెలో చోటుచేసుకున్న అమానుష ఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారి మృతదేహానికి డాక్టర్లు మంగళవారం పోస్టుమార్టం పూర్తి చేశారు. ఆ తర్వాత చిన్నారి భౌతికకాయాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. వైద్య పరీక్షలు,

...మిగతాది 2 లో

# సవరణ బిల్లు 2026కు శాసనసభ ఆమోదం

- 18 ఏళ్లు నిండిన యువతకు ఏడాదికి నాలుగు సార్లు ఓటు హక్కు నమోదు
- కేంద్ర చట్టంతో అనుసంధానం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తరపున శాసనసభలో బిల్లును ప్రవేశ పెట్టిన మంత్రి కందుల దుర్గేష్



**జయభేరి, విజయవాడ :**

ఈ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్న శాసనసభ్యులు లోకం నాగ మాధవి, ఎన్. ఈశ్వరరావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఓటర్ల జాబితాలో అక్రమాలను తొలగించి, పారదర్శకమైన జాబితాను రూపొందించాలని సూచన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో

...మిగతాది 2 లో



## రాబోయే రోజుల్లో వానలు

- ఫిబ్రవరి 22, 23, 24 తేదీలలో తెలంగాణలో పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు
- ఇరవై నుంచి నలభై మిల్లీమీటర్ల మేర వర్షం కురిసే అవకాశం

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 18 :**

ఈ ఏడాది తొలిసారిగా అకాల వర్షాలు వచ్చే వారం కురవనున్నాయి. భారత వాతావరణ శాఖ అంచనా ప్రకారం.. హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉంది. వడగళ్లు, పిడుగులు పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. వచ్చే వారం 20 నుంచి 40 మిమీ

...మిగతాది 2 లో

## రెండు పార్టీలు తెలంగాణ వ్యతిరేకం



**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 18 :**

కాంగ్రెస్, బీజేపీలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం జెండాలు, అజెండాలు పక్కనపెట్టి దిగజారుడు రాజకీయాలు చేశారని విమర్శించారు. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీటీమ్ అంటూ కాంగ్రెస్... కాంగ్రెస్ కు బీఆర్ఎస్ బీటీమ్ అంటూ బీజేపీ.... గత 12 ఏళ్లుగా చేసిన ప్రచారమంతా తప్పుడు ప్రచారమేనని తేలిపోయిందని అన్నారు. ఆ రెండు పార్టీలు తెలంగాణ వ్యతిరేక టీమ్ అని తేలిపోయిందని చెప్పారు. "మార్పు అంటే బీజేపీతో కలవడమా? ఇదేనా మీరు తెస్తానన్న మార్పు?"

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## తెలంగాణను నిలబెట్టడమే లక్ష్యం

అదేవిధంగా, 360 కిలోమీటర్ల పొడవున్న రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కొనసాగుతోందని, రీజినల్ రింగ్ రైల్వే ప్రణాళికలు అమలులో ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ విద్యుత్ వినియోగంపై మాట్లాడుతూ, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ట డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు. ఇందులో గ్రీన్ ఎనర్జీ వాటా 25 శాతంగా ఉందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులు, ముఖ్యంగా డేటా సెంటర్లు, పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీని కోరుకుంటున్నాయని పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, శక్తి, ఉపాధి, వ్యవస్థాపకత మధ్య సమతుల్యతను సాధిస్తూ, గ్రీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణను మొత్తం దేశానికి ఆదర్శంగా నిలబెట్టడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు

అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని ముఖ్యంగా హైదరాబాద్ నగరానికి దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే అక్కడ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదని హైదరాబాద్‌కు దూరంగా గతంలో 42వేల ఇండ్లను నిర్మించగా అందులో సగం మంది మాత్రమే అక్కడ నివసిస్తున్నారని ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో తేలిందని సమావేశంలో అధికారులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చాలాచోట్ల బోగస్ లబ్ధిదారులు కూడా ఉన్నారని అధికారులు మంత్రులకు వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా నిరుపేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా, వారి నివాస ప్రాంతాలకు దగ్గరగా స్థానిక పరిస్థితులను బట్టి ఐదు నుంచి 10 అంతస్తుల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలనే ఆలోచన చేస్తున్నామని, వచ్చే క్యాబినెట్ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముగ్గురు మున్సిపల్ కార్పోరేషన్ల కమీషనర్లు, నాలుగు జిల్లాల కలెక్టర్లు సమన్వయంతో వారి వారి ప్రాంతాలలోని స్థలాలను గుర్తించి ఎన్ని ఇండ్లు నిర్మించవచ్చు, ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు వంటి వివరాలతో పది రోజుల్లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మురికి వాడల్లో స్థలం ఉన్నవారు అంగీకరిస్తే ఆ ప్రాంతంలో జీప్లస్ 5 వరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి అభివృద్ధి చేయాలన్న ఆలోచన చేస్తున్నామని జేఎన్ఎన్‌యూఆర్ఎం పథకంలో నిర్మించిన ఇండ్లు శిథిలావస్థకు చేరాయని వాటి స్థానంలో కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే ఆలోచన చేస్తున్నామన్నారు. మూడు మున్సిపల్ కార్పోరేషన్ల పరిధిలో ఇండ్ల స్థలాలు ఉన్న 28వేల మంది లబ్ధిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మార్చి చివరినాటికి లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లకు లబ్ధిదారులను గుర్తించి ఆ లబ్ధిదారులతోనే ఆ ఇండ్లను పూర్తి చేసుకునేలా అంతకుముందు చేసిన మొత్తాన్ని పరిగణనలోకి తీసుకొని మిగిలిన నిధులను హౌసింగ్ కార్పొరేషన్ నిధులను మంజూరు చేస్తుందని తెలిపారు. చాలా చోట్ల ఇండ్లు తీసుకొని అక్కడ నివాసం లేని వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని, అలాగే బోగస్ లబ్ధిదారులను కూడా గుర్తించాలని కలెక్టర్లను స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనర్హుల స్థానంలో రాజకీయాలకు అతీతంగా సమీపంలో ఉన్న అర్హులైన పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్లకు సూచించారు. 2 బిహెచ్‌కే నివాస ప్రాంతాలలోని ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ పంపిణీ సంస్థలు విద్యుత్ మీటర్లను లబ్ధిదారుల పేర్లకు బదిలీ చేయాలని అలాగే 2బిహెచ్‌కె కాలనీల్లో తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాలు, ఎస్టీపీలు, మరియు యూజీడీల వ్యవస్థ హైదరాబాద్ వాటర్ బోర్డు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఆర్.ఆర్.ఆర్, ఓ ఆర్ ఆర్ మధ్య అఫర్డబుల్ హౌసింగ్ పాలసీ ఆర్.ఆర్, ఆర్, ఓ ఆర్ ఆర్ పరిధిలో మధ్యతరగతి ప్రజల కోసం గతంలో కెపిహెచ్‌బీలో నిర్మించిన మాదిరిగానే ఇండ్లను నిర్మిస్తామని ఇందుకు నాలుగు ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.


## సవరణ బిల్లు 2026కు శాసనసభ..

'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ సవరణ బిల్లు 2026'కు ఏకగ్రీవ ఆమోదం లభించింది. ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖా కొణిదల పవన్ కళ్యాణ్ తరఫున పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సభ్యులందరూ బిల్లును స్వాగతించారు. బిల్లులోని ముఖ్యాంశాలు పరిశీలిస్తే గతంలో పంచాయతీరాజ్ సంస్థల్లో ఓటు హక్కు పొందడానికి కేవలం జనవరి 1వ తేదీని మాత్రమే ప్రామాణికంగా తీసుకునేవారు. దీనివల్ల జనవరి 2న 18 ఏళ్లు నిండిన యువత మరో ఏడాది వేచి చూడాల్సి వచ్చేది. తాజా సవరణ ప్రకారం, ఏడాదికి నాలుగు సార్లు (జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1) ఓటు హక్కు నమోదుకు అవకాశం కల్పించారు. అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన కేంద్ర చట్టం ఇప్పటికే ఈ నాలుగు తేదీల విధానాన్ని అమలు చేస్తోంది. మున్సిపాలిటీల్లో కూడా ఇదే విధానం ఉంది. ఇప్పుడు పంచాయతీరాజ్ సంస్థలను కూడా వీటికి అనుసంధానించడం ద్వారా రాష్ట్రంలో ఒకే విధమైన ఓటర్ల జాబితా విధానం అమల్లోకి వస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం డిసెంబర్ 23, 2025న ఈ అంశంపై ఆర్డినెన్స్ జారీ చేసింది. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో దీనికి శాసనసభ చట్టబద్ధత కల్పించింది. ఈ బిల్లుపై జరిగిన చర్చలో ఎమ్మెల్యేలు లోకం నాగ మాధవి (నెల్లిమర్ల), ఎన్. ఈశ్వరరావు (ఎచ్చెర్ల), గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమహేంద్రవరం రూరల్) పాల్గొన్నారు. ఓటర్ల జాబితాలో అక్రమాలను తొలగించి, పారదర్శకమైన జాబితాను రూపొందించాలని వారు సూచించారు. సభ్యుల సూచనలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్తానని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సభ్యులందరి ఆమోదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ సవరణ బిల్లు 2026 ఆమోదం పొందినట్లు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రకటించారు.

## మైనర్ బాలికపై అత్యాచారం

పోలీసు దర్యాప్తులో అత్యంత దారుణమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పోస్టుమార్టం నివేదిక ప్రకారం బాలికపై అత్యాచారం జరిగినట్లు డాక్టర్లు ధృవీకరించారు. నిందితుడు అత్యంత కిరాతకంగా చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడటమే కాకుండా, ఆపై పాపను నీళ్ల డ్రమ్ములో ముంచి ఊపిరాడకుండా చేసి హత్య చేశాడని నిర్ధారణ అయ్యింది. మదనపల్లెకి చెందిన 7 ఏళ్ల బాలిక రెండో తరగతి చదువుతోంది. సోమవారం స్కూల్‌కు సెలవు ఇవ్వడంతో ఇంటి వద్ద ఉన్నది. మరోవైపు తల్లి పనికి వెళ్లింది. బాలిక ఆడుకునేందుకు ఇంటి నుంచి బయటకు వెళ్లింది. సాయంత్రం 4.30 గంటలకు తల్లి ఇంటికి ఫోన్ అడగగా చిన్నారి ఇంట్లో లేదని, ఆడుకోవడానికి ఫ్రెండ్స్ వద్దకు వెళ్లి ఉంటుందని భావించారు. ఎంతకు తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల వెతికి చివరికి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఓ టీం రంగంలోకి గాలింపు చేపట్టింది. స్థానికంగా ఎవరూ తెలియదని చెప్పడంతో చివరికి బాలిక ఎదురింట్లో ఉంటున్న కులవర్ధన్ ఇల్లు రాత్రి 1.30 గంటలకు గాలించడానికి వెళ్లారు. ఎంత తలుపుకొట్టినా కులవర్ధన్ తలుపు తీయలేదు. కిటికీలోంచి చూస్తే నిద్రపోతున్నట్లు కనిపించాడు. బాలిక తాత మాత్రం చివరగా కులవర్ధన్‌తోనే బాలిక కనిపించిందని చెప్పడంతో మంగళవారం ఉదయం మళ్లీ అతడి ఇంటికి వెళ్లి చూడగా దారుణం వెలుగు చూసింది. డ్రమ్ములో బాలిక మృతదేహమై ఉండటాన్ని గుర్తించి అంతా షాకయ్యారు. ఇదిలా ఉంటే.. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో నిన్న అదృశ్యమైన ఏడేళ్ల బాలిక శవంగా కనిపించిన సంగతి తెలిసిందే. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా.. ఇంటికి సమీపంలోనే బాలిక ఓ డ్రమ్ములో శవమై కనిపించింది. కులవర్ధన్ అనే వ్యక్తిని అనుమానించారు పోలీసులు. ఈ కులవర్ధన్ బాలిక ఇంటి సమీపంలోనే నివాసం ఉంటున్నాడు. అత్యాచారం చేసి.. ఆపై హత్య చేసి డ్రమ్ములో కుక్కి చంపినట్టు పోలీసులు నిర్ధారించారు. ఈ క్రమంలోనే పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టగా.. అతడి డెడ్ బాడీ ఈ ఉదయం చెరువులో దొరికింది.

# యెల్లో మెటల్ ధరల పతనానికి రష్యా మాస్టర్ స్ట్రోక్



రష్యా తీసుకున్న ఒక కీలక నిర్ణయం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలపై పెను ప్రభావం పడే అవకాశం ఉందన్న వార్తలు ఇప్పుడు మదుపర్లలో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. బంగారం ధరలు సామాన్యులకు షాకిస్తున్నాయి. గతేడాది కాలంగా గోల్డ్ ధరలు అంతకంతకూ పెరుగుతూ రికార్డులు క్రియేట్ చేస్తుంది. అటు వెండి సైతం బంగారంతో మించి పైపైకి దూసుకెళ్తుంది. అయితే నిన్నటి వరకు ఆకాశమే హద్దుగా దూసుకుపోయిన పసిడి ధరలు ఇప్పుడు దిగివచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. గత కొంతకాలంగా భారత్‌లో ఒక సావరిన్ (ఎనిమిది గ్రాముల) బంగారం ధర రూ.1,15,000 మార్కును దాటి.. సామాన్యులకు ఎనిమిదవ వింతలా మారుతుందేమోనన్న ఆందోళన కలిగించింది. అయితే తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకున్న అనూహ్య పరిణామాలు బంగారం ధరల పతనానికి నాంది పలికాయి. జనవరి 29 నుండి బంగారం ధరల్లో స్థిరమైన తగ్గుదల కనిపిస్తోంది. త్వరలోనే ఇది రూ.1 లక్ష కంటే కిందికి పడిపోయే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు భారత మార్కెట్‌లో బంగారం ధరలు అనూహ్యంగా రూ. 1 లక్ష దిగువకు పడిపోయే అవకాశం ఉందన్న అంచనాలు వెలువడుతున్నాయి. రష్యా తన బంగారు నిల్వలను భారీగా విక్రయించాలని లేదా మార్కెట్‌లోకి వదలాలని తీసుకున్న నిర్ణయం వల్ల సరఫరా పెరిగి ధరలు తగ్గవచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రస్తుతం రికార్డు స్థాయి ధరలతో ఉన్న పసిడి, ఈ పరిణామంతో సామాన్యులకు కొంత ఊరటనిచ్చే దిశగా సాగుతోంది. కామెక్స్ గోల్డ్ ధరలు త్వరలో ఔన్సుకి 3,000 డాలర్ల మార్కును తాకే అవకాశం ఉందని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. రష్యా కదలికల వల్ల డాలర్ ఇండెక్స్‌లో వచ్చే మార్పులు , భౌగోళిక రాజకీయ పరిస్థితులు పసిడి ధరను ప్రభావితం చేయనున్నాయి. సరఫరా, డిమాండ్ మధ్య ఉన్న సమతుల్యత దెబ్బతినడం వల్ల ధరల్లో తీవ్రమైన హెచ్చుతగ్గులు చోటుచేసుకునే అవకాశం ఉంది. భారతదేశం ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద బంగారం వినియోగదారు కావడంతో, అంతర్జాతీయ మార్కెట్ మార్పులు నేరుగా ఇక్కడి ధరలపై ప్రభావం చూపుతాయి. రష్యా నుండి వచ్చే సమాచారం నిజమైతే, దేశీయంగా 10 గ్రాముల బంగారం ధర గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. అయితే, ఇదే సమయంలో రూపాయి విలువ పతనం వంటి ఇతర అంశాలు కూడా ధరలను నియంత్రించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బంగారం ధరలు తగ్గవచ్చనే అంచనాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. ఒకవైపు ధరల పతనం ఆకర్షణీయంగా కనిపించినా, రష్యా వంటి పెద్ద ఆర్థిక శక్తుల నిర్ణయాలు మార్కెట్‌ను త్వరగా మార్చగలవు. అందుకే దీర్ఘకాలిక పెట్టుబడుల విషయంలో వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడం ఉత్తమమని వారు అభిప్రాయపడుతున్నారు. బంగారం ధరలు అకస్మాత్తుగా తగ్గడానికి ప్రధాన కారణం రష్యా తీసుకున్న ఒక వ్యూహాత్మక నిర్ణయం. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం.. అంతర్జాతీయ వాణిజ్యంలో రష్యా తిరిగి అమెరికా డాలర్‌ను ఉపయోగించాలని నిర్ణయించుకుంది. గతంలో డాలర్‌ను బలహీనపరిచేందుకు రష్యా, చైనా వంటి దేశాలు భారీగా బంగారాన్ని నిల్వ చేశాయి. అయితే ఇప్పుడు రష్యా తిరిగి డాలర్ వైపు మొగ్గు చూపడంతో గ్లోబల్ మార్కెట్‌లో డాలర్ విలువ అనూహ్యంగా పెరుగుతోంది. సాధారణంగా డాలర్ విలువ పెరిగినప్పుడు, అంతర్జాతీయ ఇన్వెస్టర్లు సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం నుండి తప్పుకుని డాలర్ వైపు మళ్లుతారు. దీనివల్ల బంగారంపై డిమాండ్ తగ్గి ధరలు పడిపోతాయి. ట్రంప్ విధించిన ఆర్థిక ఆంక్షలను ధిక్కరించేందుకు ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు ఒక కూటమిగా ఏర్పడి డాలర్‌ను కాదని బంగారాన్ని నిల్వ చేశాయి. కానీ రష్యా ఇప్పుడు తన వైఖరిని మార్చుకుని తిరిగి డాలర్ ఆధారిత ట్రేడింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వడం ప్రపంచ వాణిజ్య ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేసింది. ఇది ప్రపంచవ్యాప్తంగా బంగారం నిల్వలను మార్కెట్లోకి తెచ్చేలా ప్రేరేపిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,15,000 వద్ద ట్రేడ్ అవుతోంది. కానీ నిపుణుల అంచనా ప్రకారం.. యుద్ధ వాతావరణం, రాజకీయ అస్థిరత తగ్గడం వల్ల బంగారంపై ఒత్తిడి తగ్గింది. అంతర్జాతీయంగా డాలర్ పుంజుకోవడం వల్ల భారత్‌లో పసిడి ధర లక్ష రూపాయల లోపుకు చేరుకోవడం ఖాయమని తెలుస్తోంది. బంగారం ధరలు తగ్గుతున్నప్పటికీ, కొనుగోలుదారులు ఒకేసారి భారీగా పెట్టుబడి పెట్టకుండా ధరలు పూర్తిగా స్థిరపడే వరకు వేచి చూడటం మంచిదని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. ఏది ఏమైనా, పెళ్లిళ్ల సీజన్ సమీపిస్తున్న వేళ ధరలు తగ్గుతుండటం భారతీయ కుటుంబాలకు పెద్ద ఊరటనిచ్చే విషయమే. రష్యా నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి ఆర్థిక మార్పులకు దారితీస్తుందో రానున్న రోజుల్లో చూడాలి. గతేడాది బంగారం ధరలు ఏకంగా 70% మేర పెరిగి రికార్డు స్థాయి రూ. 1.80 లక్షలను తాకాయి. అయితే, అంతర్జాతీయంగా ఔన్సు బంగారం ధర ప్రస్తుతం ఉన్న 5,000 డాలర్ల నుండి 3,000 డాలర్లకు పడిపోతే, దేశీయ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ. 90,000 నుంచి రూ. 1,00,000 మధ్య స్థిరపడొచ్చని నిపుణులు విశ్లేషిస్తున్నారు.




## రెండుగా పాకిస్తాన్

జయభేరి, లాహోరం, ఫిబ్రవరి 18 :

మన పొరుగు దేశం పాకిస్తాన్ మళ్లీ రెండు ముక్కలు కాబోతోందా అంటే అవుననే అంటున్నారు పరిశీలకులు. దశాబ్దాలుగా పాకిస్తాన్ నుంచి విభజన పోరాటం చేస్తున్న బలూచిస్తాన్.. పాకిస్తాన్ నుంచి విడిపోవడం దాదాపు ఖాయం అయినట్లు తెలుస్తోంది. ఇటీవల పాకిస్తాన్ మంత్రి చట్టసభలో మనము.. వాళ్లు అని చెప్పడం 1971 బంగ్లాదేశ్ విడిపోయినప్పుడు వాడిన పదాలను గుర్తు చేస్తోంది. ఈ పరిణామాలు బలూచ్ స్వాతంత్ర్య ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి. బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) 1 నిమిషం 10 సెకన్ల వీడియోలో పాకిస్తాన్ సైనికులు జీమీల్, షమ్స్ తబ్రేజ్‌లను చూపించింది. వీరిని 7 రోజుల్లో విడుదల చేయకపోతే చంపేస్తామని హెచ్చరించారు. 5 వేల అత్యాధునిక డ్రోన్లతో ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌పై దాడులు చేస్తున్నారు. ఇప్పటివరకు 1,184 మంది పాక్ సైనికులు మరణించారు. బలూచిస్తాన్ సీఎం అక్తర్ మెంగల్ 15 రోజుల క్రితం రాజీనామా చేసి, 'ఇక పాకిస్తాన్‌లో ఉండదు' అని ప్రకటించారు. 1947లో ఖాన్ ఆఫ్ కలాట్‌తో ఒప్పందం ఉల్లంఘించి, 1950లో బలూచిస్తాన్‌ను బలవంతంగా కలిపారు. 1958లో నవాబ్ నవరోజ్ ఖాన్ తిరుగుబాటు చేసి అరెస్టు చేయబడ్డాడు. 2006లో నవాబ్ అక్బర్ బుగ్తి హత్యకు దారి తీసింది. ఇలా పాకిస్తాన్ బలూచిస్తాన్‌ను మోసం చేసింది. దీంతో బలూచ్ ప్రజలు పాకిస్తాన్‌ను విశ్వసించడం లేదు. 2002లో చైనా-పాక్ ఆర్థిక మార్గం (సీపీఈసీ) ప్రకటించడం బలూచ్‌లలో కోపాన్ని మేల్కొలిపింది. ఇప్పుడు బీఎల్ఏ ఆపరేషన్ హెరాఫ్ 2.0లో భారత సరిహద్దు యాంటీ-డ్రోన్ టెక్నాలజీతో దాడి చేస్తోంది. భవిష్యత్‌లో పాకిస్తాన్‌కు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉంది. బలూచ్ నాయకులు 'పాకిస్తాన్ ఆక్రమణ' అని పిలుస్తున్నారు. మెంగల్ 'ప్రభుత్వ అధికారం ఏ ఇంచ్ లేకుండా పోయింది' అన్నారు. ఈ ఘటనలు 1971 బంగ్లాదేశ్ సారాంశాన్ని పునరావృతం చేస్తూ, పాక్‌కు కీలక సవాలుగా మారాయి.

## రాబోయే రోజుల్లో వానలు

వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసిందివాతావరణ నిపుణుడు టి. బాలాజీ తెలిపిన వివరాల ప్రకారం, ఫిబ్రవరి 22, 23, 24 తేదీలలో తెలంగాణలో పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా హైదరాబాద్, వరంగల్, సిద్దిపేట, ఖమ్మం, కరీంనగర్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఐఎమ్‌డీ అంచనా ప్రకారం వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉంది. పొగమంచుతో ఉదయం వేళ ప్రజలు ఇబ్బంది పడతారు. ఇరవై నుంచి నలభై మిల్లీమీటర్ల మేర వర్షం కురిసే అవకాశం ఉందని, హైదరాబాద్ వాసులను సైతం అప్రమత్తం చేశారు. వాతావరణ శాఖ పొగమంచు కురుస్తుందని పేర్కొన్నప్పటికీ, వర్షాలకు సంబంధించి ఎటువంటి హెచ్చరికను జారీ చేయలేదు. ఫిబ్రవరి 20 వరకు ఉదయం లేదా రాత్రి సమయాల్లో పొగమంచు కురుస్తుంది. వర్షాలు, వడగళ్ల వానల సూచనల ప్రకారం వచ్చే వారంలో అందుకు తగినట్లుగా ప్లాన్ చేసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది కనుక, ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 2026 సంవత్సరంలో తొలిసారి అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో వడగళ్ల వానలు కురిసే ప్రమాదం ఉందని, ఇప్పటికే రాష్ట్రంలో పొగమంచు కురుస్తుందని అటు భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. ఫిబ్రవరి నాలుగో వారంలో వర్షాలు కురవనున్నాయి. ఫిబ్రవరి 22, 23, 24 తేదీలలో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెదర్ నిపుణుడు టి. బాలాజీ సూచించారు.

## రెండు పార్టీలు తెలంగాణ వ్యతిరేకం

అని సీఎం రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. ఢిల్లీలో కొట్టుకున్నట్టు నటిస్తూ... గల్లీలో చేతులు కలుపుకుని వాటాలు పంచుకుంటున్నారని ఆరోపించారు. సిర్పూర్ కాగజ్ నగర్, మెట్‌పల్లి, అమన్ గల్, అలియాబాద్, నర్సాపూర్ ఫలితాలే దీనికి సాక్ష్యమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో ఉన్న బలాన్ని చూసి భయపడే ఈ రెండు పార్టీలు సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి కుట్రలకు తెరలేపాయని, రాబోయే రోజుల్లో ప్రజలే వీళ్లకు బుద్ధి చెబుతారని హరీశ్ రావు గట్టిగా చెప్పుకొచ్చారు.

## పరిషత్ ఎన్నికల నోటిఫికేషన్

సర్పంచ్, మున్సిపాలిటీ ఎన్నికలు పూర్తి కావడంతో రేవంత్ రెడ్డి సర్కార్.. స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. త్వరలోనే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తులు చేస్తోంది. ఇందులో భాగంగానే ఈనెల 23వ తేదీన తెలంగాణ మంత్రి వర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ భేటీలోనే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలతోపాటు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల నిర్వహణపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 23వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు తెలంగాణ మంత్రిమండలి సమావేశం కానుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై.. సీఎం, మంత్రులు చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. మరీ ముఖ్యంగా తెలంగాణ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై కీలక చర్చలు జరపనున్నారు. అదే సమయంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పరిషత్ ఎన్నికల గడువు పూర్తి కావడం.. ఇటీవలె సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు ముగియడంతో.. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించే యోచనలో రేవంత్ సర్కార్ ఉంది. అదే సమయంలో త్వరలోనే జీహెచ్ఎంసీ పాలకవర్గం గడువు కూడ ముగియనుండటంతో ఆ ఎన్నికలపైనా కేబినెట్ భేటీలో చర్చలు జరపనున్నారు. ఇక ఇటీవలె జీహెచ్ఎంసీని 3 కార్పొరేషన్లుగా విభజించగా.. ఎన్నికలు ఎలా నిర్వహించాలి, ఎలాంటి సమస్యలు ఎదురవుతాయి, వాటిని ఎలా అధిగమించాలి అనే దానిపై చర్చించనున్నారు. మరోవైపు.. ఈ మంత్రి వర్గ సమావేశానికి ముందే తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక సంఘటన చోటు చేసుకోనుంది. ఈ నెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు దేశ రాజధాని ఢిల్లీలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన ఏఐసీసీ వేదికగా కీలక భేటీ జరగనుంది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా రాష్ట్ర మంత్రివర్గం మొత్తం ఢిల్లీకి వెళ్లనుంది. కేబినెట్ భేటీకి ముందు హస్తం పార్టీ అధిష్ఠానంతో జరగనున్న ఈ భేటీ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆ సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారు.. ఆ తర్వాత జరిగే కేబినెట్ భేటీలో ఏం చర్చిస్తారు అనేది ఇప్పుడు తెలంగాణలో ఆసక్తిగా మారింది.

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

పది రాష్ట్రాల్లో మొత్తం 37 రాజ్యసభ ఎంపీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రక్రియ మొదలైంది. ఏప్రిల్ 9కి తెలంగాణ నుంచి కేఆర్ సురేశ్‌రెడ్డి, అభిషేక్ సింఘ్వీల రాజ్యసభ పదవీ కాలం పూర్తికానుంది. తమిళనాడులో ఆరుగురు, బెంగాల్‌లో అయిదుగురు, బిహార్‌లో అయిదుగురు, ఒడిశాలో నలుగురు, అస్సాంలో ముగ్గురు, చత్తీస్‌ఘడ్, హర్యానాల్లో ఇద్దరేసి, హిమాచల్ ప్రదేశ్‌లో ఒక రాజ్యసభ సీటు ఖాళీ కాబోతున్నాయి. రాజ్యసభ నిరంతర సభ కాగా, అందులో 37 మంది సభ్యుల పదవీకాలం ఏప్రిల్‌లో ముగియనుందని తెలిసిందే. ఈ ఖాళీల భర్తీకి సంబంధించి ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 26న ఈసీ విడుదల చేయనుంది. మార్చి 5 వరకు నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించారు. మార్చి 9వ వరకు దరఖాస్తులు విత్‌డ్రా చేసుకునే వీలుంటుంది. షెడ్యూల్ ప్రకారం మార్చి 16వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఓటింగ్ నిర్వహిస్తారు. సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు చేపట్టి ప్రక్రియ విజేతను ప్రకటిస్తారు.

# పాలమూరు జిల్లాకు అడుగడుగున అన్యాయమే..

- లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయాలి
- ప్రొఫెసర్ హరగోపాల్
- లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తేనే వలసలు ఆగుతాయి..!

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 18 :**




పాలమూరు రంగారెడ్డి జిల్లాలకు ప్రాధాన్యత ఇచ్చి, చారిత్రాత్మక అవసరంగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయాలని పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షులు ప్రొఫెసర్ జి.హరగోపాల్ డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం ఎందుకు చేపట్టలేదు, జలవనరుల కల్పనలో అసమానతలు, పర్యవసనాలు అనే అంశంపై బుధవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో పాలమూరు అధ్యయన వేదిక, షాద్ నగర్ ప్రజాసంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర సాధన సమయంలో పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో పాలమూరు కరువు, నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్య పై దేశవ్యాప్తంగా అన్నివేదికలపై మాట్లాడామని గుర్తు చేశారు. పాలమూరు జిల్లా కరువు, వలసల జిల్లా అని, వలసలతో ప్రజలు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని, ఇవన్నీ మారాలంటే సాగునీరు కావాలని చెప్పాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రాధాన్యతలు మారిపోవడంతో ఉద్యమకారుల ఆకాంక్షలైన ఉచిత విద్య, నీళ్లు నిధుల విషయంలో పాలమూరు రంగారెడ్డి జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నరు ఇది చారిత్రాత్మకమైన వాస్తవమని అన్ని రాజకీయ పార్టీల నాయకులు అంగీకరించాల్సిన విషయమన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు విలువలతో కూడిన రాజకీయాలు చేస్తే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎప్పుడో న్యాయం జరిగేదని పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధులకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేస్తామని ధైర్యం సైతం లేదని అన్నరూ. నీళ్ల విలువ నల్గొండ జిల్లా ప్రజా ప్రతినిధులకు బాగా తెలుసని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో సైతం బలమైన శాఖలలో ప్రజా ప్రతినిధులు కొనసాగుతున్నారని తెలిపారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుతో ఇప్పటికే సస్యశ్యామలమైన నల్గొండ జిల్లా, పాలమూరు జిల్లాలోని డిండిలో రిజర్వయార్ కట్టి నల్గొండ జిల్లాకు నీటిని తరలిస్తున్నారని తెలిపారు. పాలమూరు జిల్లాలో పారే నీటిపై రిజర్వాయర్లను కట్టి ఊర్లను ముంచి నల్గొండకు నీటిని తరలించడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అభివృద్ధి చెందిన ప్రాంతానికి, వెనకబడిన ప్రాంతం నుంచి నీటిని తరలించడం తగదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తున్నా పాలమూరు జిల్లాలో నేటికీ వలసలు ఆగలేదని, ప్రజలు రాజకీయంగా వెనకబడి ఉండడంతోనే ఈ సమస్య కొనసాగుతూ వస్తుందని అన్నారు. ఈ ప్రాంతానికి చెందిన పౌర సమాజం చైతన్య వంతంగా లేకపోతే, ప్రశ్నించకపోతే, ఒత్తిడి పెట్టకపోతే జరగాల్సిన అన్యయ్య జరగాలని అన్నారు. రాజకీయ నాయకులు అంటే ప్రజల సమస్యలను పరిష్కరించే వారని కానీ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ లకు వారే పెద్ద సమస్యగా మారారని అన్నారు. తమ ఓట్లతో ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులను ప్రజలు అడగకపోవడమే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు వెనుకబాటుతనానికి కారణమని తెలిపారు. న్యాయానికి ఓ ప్రమాణం ఉండాలని, ఎవరు వెనకబడి ఉన్నారో, బలహీనులైన వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చి, చారిత్రాత్మక అవసరంగా గుర్తించి లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను వెంటనే పూర్తి చేయాలని ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. ఈ సదస్సులో ఆర్థిక శాస్త్రవేత్త డి.నరసింహా రెడ్డి పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి,రవీంద్రనాథ్, తిరుమలయ్య ,టీజీ. శ్రీనివాస్ మందారం నరసింహులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ తీర్మానాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన శిక్షలు తప్పవు

- చట్టం ఎవరికి చుట్టం కాదు!! అక్రమ మద్యం విక్రయాలు చేస్తే కఠిన శిక్షలు
- నాగులపల్లి గ్రామ సర్పంచ్ "నాల్లపురం రాధిక అశోక్ రెడ్డి"
- సీఐ విజయ్ కుమార్, ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ కు తీర్మాన పత్రం అందజేసిన నాగులపల్లి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు
- సానుకూలంగా స్పందించిన సీఐ విజయ్ కుమార్, ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్
- నాగులపల్లిలో నేటి నుంచి పోలీసులు, ఎక్సైజ్ శాఖల నిఘా

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 18 :**




గ్రామ పంచాయతీ తీర్మానాన్ని ఏ ఒక్క షాప్ యజమాని అతిక్రమించిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించిన నాగులపల్లి గ్రామ సర్పంచ్ నాల్లపురం రాధిక అశోక్ రెడ్డి. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ ముఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామ సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి మంచి కార్యక్రమానికి నాంది పలికి ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పలువురు గ్రామ పెద్దలతో చర్చించి ఒక మంచి నిర్ణయాన్ని తీసుకున్నామని నూతన పాలక మండలి నాయకుల తీర్మానాన్ని అందరూ తూచా తప్పకుండా పాటించి గ్రామపంచాయతీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని సర్పంచ్ రాధికా అశోక్ రెడ్డి అన్నారు.

**సామాన్య కుటుంబాల కోసమే మా ఆరాటం పోరాటం..**

మద్యం ఏరులై పారడం వల్ల సామాన్య కుటుంబాలు మాత్రమే బలైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసిన సర్పంచ్ , ఉప సర్పంచ్, వార్డు సభ్యులు.మద్యం వలన తీవ్ర నష్టం జరిగింది గతం నుంచి ప్రస్తుతం వరకు కేవలం సామాన్య కుటుంబాలకు అని మరింత నష్టం వాటిల్లక ముందే జాగ్రత్త వహించాలని ఆలోచించి సంపూర్ణ మద్యపాన నిషేధ కార్యక్రమం చేపట్టామని అన్నారు.

**నేటి నుంచి పూర్తిస్థాయిలో నాగులపల్లిలో ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ నిఘా......**

అక్రమ మద్యం అమ్ముతున్నట్లు ఫోటో, వీడియో, వంటి ఇటువంటి ఆధారాలు దొరికిన కఠినమైన శిక్షణలతో కూడిన శిక్షలు తప్పవని హెచ్చరించిన పాలకమండలి నాయకులు. మంచి కోసం మార్పు కోసం చేస్తున్న ఈ పోరాటానికి ప్రజల మద్దతుతో పాటు షాపు యజమానుల సహకారం ఉంటే మరింత మంచిదని షాపు యజమానులు కూడా ఆలోచించి మద్యం విక్రయాలు పూర్తిస్థాయిలో నిలిపివేసి అనవసరమైన చిక్కుల్లో పడకుండా గ్రామ అభివృద్ధికి సహకరించాలని నూతన పాలకమండలి సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి హరిశంకర్, గ్రామ సర్పంచ్ నాల్లపురం రాధిక అశోక్ రెడ్డి, ఉప సర్పంచ్ గడిగెల సుమన్ గౌడ్, వార్డు సభ్యులు; వానరాసి స్వామి, గోడల భౌరయ్య , మొగుటం కుమార్, గ్రామ యువకులు; చిలకమర్రి రాజు, కొల్లూరి చంద్రశేఖర్, ఆవుల నరసింహారెడ్డి, కారోబార్ నరసింహ పాల్గొన్నారు.





# వనస్థలిపురంలో దారుణం

- భార్యను హతమార్చిన మాజీ భర్త

**జయభేరి, హైదరాబాద్ :**

వనస్థలిపురంలో దారుణం జరిగింది. తనకు విడాకులు ఇచ్చిందన్న కోపంతో భార్యను మాజీ భర్త హత్య చేసాడు. వనస్థలిపురం గ్రీన్ సీటీ కాలనీలోని అపార్ట్మెంట్ లో సునీత ఇంట్లో కి మాజీ భర్త మహేష్ రెండు కత్తులతో పెట్రోల్ డబ్బా తో వచ్చి దారుణంగా హత్య చేసాడు. ఇంట్లో కి ఎవరైనా వస్తె పెట్రోల్ పోసి తగలబెడుతాని బెదిరింపులకు పాల్పడ్డాడు. నిందితుడు పోలీసుల అదుపులో వున్నాడు. తనకి (మహేష్) సునీత తో గతం వివాహం జరిగిందని, నాపై కేసులు పెట్టీ విదేశాలకు వెళ్లకుండా చేసిందని కోపంతో ఆమెను హత్య చేసినట్లు అని మహేష్ పోలీసులకు తెలిపినట్లు సమాచారం.. విడాకుల అనంతరం శ్రీనాథ్ అనే వ్యక్తిని పెళ్లి చేసుకుంది. సునీత ఇప్పుడు ప్రస్తుతం మూడు నెలల గర్భవతి.

# విద్యార్థులు ప్రభుత్వ బడిలోనే చదువుకునేలా చూడాలి

- పెద్దకందుకూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు

**జయభేరి, యాదగిరిగుట్ట :**



ప్రభుత్వ పాఠశాలలో మంచి బోధన అందుతుందని,ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునేలా ఉపాధ్యాయులు చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. బుధవారం యాదగిరిగుట్ట మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ స్కూల్లో మొత్తం విద్యార్థులు ఎంత మంది ఉన్నారని, పదో తరగతిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అన్ని సబ్జెక్ట్స్ సిలబస్ పూర్తి చేశారా,ప్రతి రోజూ క్లాసులు జరుగుతున్నాయా లేదా అని, ఉదయం 5 గంటలకే పిల్లలకు వేకప్ కాల్ చేస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు గణితంలో ప్రశ్నలు వేసి,వాటి సమాధానాలు బోర్డుపైన చెప్పి అందరినీ ఆశ్చర్యపర్చారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవ్వాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని,వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి బోధన అందుతుందని,ఇప్పటి నుండే గ్రామంలో ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల విద్యా బోధనపై అవగాహన కల్పించాలన్నారు. పెద్ద కందుకూరు గ్రామంలో ఉండే ప్రతి విద్యార్థి ప్రభుత్వ బడిలో చదువుకునేలా చూడాలన్నారు.
విద్యార్థులు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని,విద్యతో పాటు క్రీడలు,ఇతర రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో ఏసిబి దాడులు




**జయభేరి, మేడ్చల్ :**

కుత్బుల్లాపూర్ దుండిగల్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో ఏసిబి రైడ్స్ నిర్వహించింది. డిప్యూటీ కమిషనర్ ఛాంబర్ లో ఏసీబీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో చైన్ మెన్లు డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలతో ఏసీబీ అధికారుల తనిఖీలు చేపట్టినట్టు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణమహోత్సవం

- బిజెపి రాష్ట నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 18 :**

రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం వెంకమ్మ గూడ లో జరుగుతున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని భగవంతుని ప్రార్థించారు. గ్రామం భగవంతుని కృపతో అన్ని రంగాలలో అంచలంచలుగా అభివృద్ధి దిశలో నడుస్తుందని అన్నారు. గతం కంటే నేటికీ గ్రామంలో ఏ కార్యక్రమమైనా అందరూ కలిసి నుంచి అంగరంగ వైభవంగా నిర్వహించడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. స్వామివారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశోక్, బిజెపి నాయకులు సుధాకర్ అప్ప, ప్రశాంత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి




**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 18 :**

రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా నాలుగవ రోజు భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో చేశారు.ఆలయ పూజారులు వీరేశం, శివానందం కర్ణాకర్ మల్లికార్జున్ వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అనంతరం కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామ ప్రజల సంక్షేమం,శాంతి సౌభాగ్యాలు కలగాలని ప్రార్థించారు. మహాశివరాత్రి వేడుకలు గ్రామంలో భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయని అన్నారు. భగవంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో విరసిల్లాలని ప్రార్థించారు. భగవంతుని కృపతో గ్రామం అన్ని విధాల అభివృద్ధి చెందాలని ప్రతి ఇంట్లో సుఖ సంతోషంతో కూడిన జీవనం కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకమ్మగూడ సర్పంచ్ గొర్లపల్లి అశోక్,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మామిడి పల్లి సర్పంచ్ హన్మంత్ రెడ్డి, మొదల్లగూడ సర్పంచ్ పెండ్యాల అరుణ రాజు,బీఆర్ఎస్ నాయకులు జంగిలి కుమార్,శ్రీశైలం,వార్డు మెంబెర్స్ గుండాల శ్రీనివాస్ ఎర్రమోళ్ల జగన్ గుండాల రవి, గౌరిగే వెంకటేష్, భగవాన్ రాజు,చేగు శ్రవణ్, కుమ్మరి సురేష్, భరత్ గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టకు చేరిన అఖండ జ్యోతి రథయాత్ర

- ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**జయభేరి, యాదగిరిగుట్ట, పిబ్రవరి 18 :**

హైదరాబాద్‌లోని బర్కత్ పురలో ప్రారంభమైన అఖండ జ్యోతి యాత్ర బుధవారం రాత్రి యాదగిరిగుట్టకు చేరుకుంది. శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ప్రతీ ఏడాది అఖండ జ్యోతి యాత్ర యాదగిరిగుట్టకు రావడం సాంప్రదాయం. అఖండ జ్యోతి యాత్రకు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,స్థానికులు, భక్తులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళహారతులు,భజనలు, కోలాటాలు చేస్తూ యాదగిరిగుట్ట పట్టణంలోని అఖండ జ్యోతి యాత్రను ఊరేగించారు. అనంతరం అఖండ జ్యోతి రథ యాత్ర ప్రధాన ఛైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఐన్యాల చైతన్య రెడ్డి,యాదగిరిగుట్ట మున్సిపల్ ఛైర్మన్ గుండ్లపల్లి వాణిభరత్‌గౌడ్‌తో పాటు 12వ వార్డు కౌన్సిలర్ బబ్బూరి శ్రీధర్, కాంగ్రెస్ నేతలు ఈసరపు యాదగిరి గౌడ్,ఆరే ప్రశాంత్, శంకర్ నాయక్,వెంకటేశ్వర్లు చాడ బాస్కర్ రెడ్డి అఖండ జ్యోతి యాత్రలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## ఉచిత మెగా వైద్య శిబిరం

జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 18 :

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు బిపి, షుగర్, కంటి పరీక్షలు, మూత్రపిండాల పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజములు, గడ్డలు, గొంతు కణతులు, థైరాయిడ్, గర్భసంచికి సంబంధించిన వ్యాధులు, కుటుంబ నియంత్రణ, చర్మ మోకాలు, ఊపిరిజిత్తులు, మూత్రపిండాల పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్నవారికి మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గ్రామస్తులు ఉపయోగించుకున్నారని, హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు విరంధ, శ్రావణి, శ్రీను, మెడిసిటీ హాస్పిటల్స్ సిబ్బంది సంజయ్, రాఘవేందర్, చేరాలు, కవిత, కావ్య, కారోబార్ ఎరుకల స్వామి గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన



జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 18:

తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి సర్పంచ్ తునికి లక్ష్మీరామిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి డిఎంఎఫ్ 5 లక్షల నిధులతో శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరంతల గోవింద చారి, మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ఉపసర్పంచ్ తాటికొండ నరసింహులు, వార్డు సభ్యులు కొంతం సునీత, ఏసబోయిన నాగరాజు, కొంతం కళ్యాణి ,ఎయ్యాముల కనకరాజు ,వల్లపు రేఖ, నల్ల మహేష్, మన్నే మహేష్, కొంతం అనురాధ, లింగాల కనకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అభివృద్ధికి వార్డు సభ్యులు కృషి చేయాలి



జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 18 :

గ్రామ పంచాయితీ అభివృద్ధికి ఉపసర్పంచులు, వార్డు సభ్యులు కృషి చేయాలని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీలను అభివృద్ధిపరిచి అనేక అంశాల గురించి నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ఉపసర్పంచ్లు ,వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామానికి వచ్చే నిధులతో చేయవలసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ ,మాస్టర్ ట్రైనర్స్ సాయికుమార్, ఎండి అల్తాఫ్ ,పవన్ కుమార్ ,గణేష్ ,జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి



జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 18 :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లబ్ధిదారులకు ఉపాధి హామీ జాబ్ కార్డులు జారీ చేయాలని, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పనులపై గ్రామపంచాయతీల వారిగా పురోభివృద్ధినీ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు , వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులకు 12,000 చెల్లించే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ అనంత్ రెడ్డి, హౌసింగ్ ఏఈ నరేష్, ఏపీవో నారాయణ ,ఈసీ యశోద, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీ అమలు చేయాలి

- పిఆర్ టియుటిఎస్ జిల్లా నేతల డిమాండ్
- రాష్ట బాధ్యులకు ఘన సత్కారం

జయభేరి, దేవరకద్ర :




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కొత్త పీఆర్సీ నివేదికను సత్వరమే ప్రకటించి అమలు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి లు డిమాండ్ చేశారు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర కమిటీలో వివిధ హోదాల్లో నూతనంగా నియామకమైన ఈ.హరినాథ్, అత్తర్ అహ్మద్, లయన్ అశ్విని చంద్రశేఖర్, ఆర్.గోపి కాంత్, సదా శివుడు, రాము లకు మంగళ వారం మహబూబ్ నగర్ లోని పి ఆర్ టి యు భవన్ లో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి.సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి లు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన స్థిరీకరణకు సంబంధించి పిఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి రెండున్నర ఏళ్ళు గడిచినా పిఆర్సీ అమలు చేయకపోవడం, పెండింగ్ లో ఉన్న అయిదు విడతల కరవు భత్యాలను( డి ఏ) సైతం ప్రకటించని కారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జి పి ఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్స్, టి ఎస్ జి ఎల్ ఐ, సరెండర్, మెడికల్ బిల్లులను తక్షమే మంజూరు చేయాలని చేయాలని కోరారు. చేశారు. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుటుంబ సమగ్ర సర్వే కు సంబంధించి విధులు నిర్వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ ను సత్వరమే అందజేయాలని కోరారు. అనంతరం పి ఆర్ టి యు మాస పత్రిక సంపాదక వర్గ సభ్యులు గా నియామకమైన ఈ హరినాథ్ , అత్తర్ అహ్మద్ , పి ఆర్ టి యు టి ఎస్ ఎస్ రాష్ట్ర మీడియా కమిటీ సభ్యులు గా నియామకమైన లయన్ అశ్విని చంద్ర శేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గా నియామకమైన ఆర్.గోపి కాంత్ రెడ్డి, సదా శివుడు, రాము లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియుటిఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు నారాయణ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామ్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు జైపాల్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ఎల్లయ్య, పురుషోత్తం, సతీష్ రెడ్డి,రాజశేఖర్ గౌడ్, అబ్దుల్ ఖాదర్, శ్రీధర్ గౌడ్, సత్య నారాయణ, అంజయ్య, యాదయ్య,కద్తాల స్వామి, భాస్కర్, ఉదయ్ కుమార్, శ్రీకాంత యాదవ్, యాదయ్య, రాఘవేందర్,అరవింద్ శశిధర్, మధు సుధన్, వన్నాడ శ్రీనివాస్, వెంకట స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## సొసైటీ సభ్యులను సత్కరించిన బీసీ సంక్షేమ సంఘం

జయభేరి, దేవరకొండ :

విలేజ్ రూలర్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులను సత్కరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ దేవరకొండ పట్టణంలో విలేజ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులను సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ సత్కరించారు. దేవరకొండ పట్టణంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగం దాని పర్యావసనాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలో పాల్గొన్న అందరికీ మెమొంటోల్లు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వస్తువులను నివారిస్తూ సహజమైనటువంటి వస్తువులను వాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చోల్లేటి భాస్కరాచారి, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ లావుడియా భాష నాయక్,రెడ్డి కోటేశ్వరరావు,పున్న బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో Group1 ఆఫీసర్లు ట్రైనింగ్



జయభేరి, దేవరకొండ :

తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాల దేవరకొండలో Group1 ఆఫీసర్లు ట్రైనింగులో భాగంగా దేవరకొండ కళాశాలను సందర్శించి విద్యార్థులకు కావాల్సిన అవసరాలు ఉన్నటువంటి సదుపాయాలు, విద్యార్థినిలకు ఉండేటి అవకాశాలను,విద్యార్థినిలకు ఉన్నత విద్యా మార్గదర్శకాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ లో భాగంగా వచ్చిన అతిథుల వి.అలీ,సంగీత, వెంకట రమణ, శ్రేయ, సాయి తేజ పులి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం హరిప్రియ, అధ్యపక బృందం, మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్ సమావేశంలో పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షుడిగా మేకల రాజేందర్ రెడ్డి

- అభినందించిన ఎమ్మెల్యే బాలు నాయక్

జయభేరి, దేవరకొండ :

ఐ ఎన్ టి యు సి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా మేకల రాజేందర్ రెడ్డిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా మేకల రాజేందర్ రెడ్డి కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేకల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని ఐఎన్టీయూసీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఏకం చేస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడతానన్నారు. జిల్లాలో సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందుంటానన్నారు.నా ఎన్నికకు సహకరించిన మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి,ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీనారసింహుడి బ్రహ్మోత్సవం

- స్వస్తివాచనంతో ప్రారంభమైన యాదగిరీశుడి బ్రహ్మోత్సవాలు
- పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య దంపతులు,
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు
- ఈనెల 28వ తేదీ వరకు 11 రోజుల పాటు సాగనున్న ఉత్సవాలు

జయభేరి, యాదగిరిగుట్ట :



శ్రీ పంచ నారసింహ క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో దివ్యోత్సవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా తొలిరోజైన బుధవారం ఉదయం విశ్వక్సేనారాధన, స్వస్తివాచనం, రాక్షాబంధనంను శ్రీపాంచరాత్రాగమ శాస్త్రానుసారంగా ప్రధానార్చకులు,అర్చకులు, వేదపండితులు, యజ్ఞాచార్యులు, పారాయణికులు నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో నిత్యారాధనల అనంతరం మృత్సంగ్రహణము, అంకురారోపణను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి,అమ్మవార్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దంపతులు, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా వేడుకల్లో యాదగిరిగుట్ట ఆలయ ఈవో జె.భవానీ శంకర్,అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ్మమూర్తి, ఆలయ అధికారులు, సిబ్బంది,భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు.



**ఉచిత వైద్యశిబిరం..**

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కొండపైన ప్రధాన కార్యాలయం ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు,స్థానికులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# వీరభద్ర స్వామి అనుగ్రహం అందరూ పొందాలి

జయభేరి, దేవరకొండ :



వీరభద్ర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు.బుధవారం దేవరకొండ మండలం కమలాపురం జాతర సందర్భంగా వీరభద్ర స్వామి దేవాలయంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు TVN రెడ్డి, సర్పంచ్ వెంకట్ రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ కశిరెడ్డి రవీందర్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ రేపని ఇద్దయ్య,చెన్నారం సర్పంచ్ రమావత్ తులిసిరం, స్థానిక ఉప సర్పంచ్ బోదసు రాములు,నేనావత్ నాగార్జున,కీమా,వాగ్య నాయక్, సుదర్శన్, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లిలో ఉద్రిక్తత..

- బాల్క సుమన్ అరెస్ట్

జయభేరి, మంచిర్యాల :



మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఉద్రిక్తత నెలకొంది. ఇక్కడ ఛైర్మన్ ఎన్నిక విషయంలో ఉత్కంఠ కొనసాగుతోంది. బిఆర్ఎస్ నేత బాల్క సుమన్ ఇంటి చుట్టు పోలీసులు మోహరించారు. అనంతరం ఆయన్ను అరెస్ట్ చేశారు. దీంతో భారీగా అక్కడికి చేరుకున్న కార్యకర్తలు అరెస్టును అడ్డుకొనే ప్రయత్నం చేశారు. మరోవైపు క్యాతనపల్లిలో ఉద్రిక్తతల నడుమ బంద్ కొనసాగుతోంది. క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఛైర్పర్సన్, వైస్ ఛైర్మన్ ఎన్నికను మంగళవారం ఎంపి వివేక్ వెంకటస్వామి అడ్డుకున్నారని.. తమపై కాంగ్రెస్ కౌన్సిలర్లు దౌర్జన్యం చేసి అసభ్యకరంగా ప్రవర్తించారని.. బిఆర్ఎస్, సిపిఐ మహిళ కౌన్సిలర్లు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో బుధవారం పట్టణ బంద్కు బిఆర్ఎస్, సిపిఐ పిలుపునిచ్చింది.

# శ్రీ సీతారాముల కల్యాణం

- ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి
- మార్చి 26న అంకురార్పణ, 27న ధ్వజారోహణం
- టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం

**జయభేరి, ఒంటిమిట్ట :**



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని టిటిడి జెఈవో వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులను పరిశీలించి, అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెఈవో అధికారులతో కలిసి శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయం ముందు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంటశాల, ముడి సరుకులు నిల్వ ఉంచే షెడ్లను పరిశీలించి, సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా భక్తులకు అన్నప్రదాలు పంపిణీ చేసేందుకు వీలుగా టేబులు, కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయంలోను, యాగశాలలో మరమత్తు పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. టిటిడి స్థానిక ఆలయాల్లో ఏ విధంగా అయితే శ్రీవారి సేవకుల సేవలు వినియోగించుకుంటున్నారో అదేవిధంగా ఒంటిమిట్ట కోదండరామస్వామివారి ఆలయంలో వినియోగించుకోవాలని సూచించారు. ఆలయ ప్రాంగణం సమీపంలో ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాల వేదికను పరిశీలించారు. అనంతరం కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. భక్తులకు తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించే 17 కౌంటర్లు, ప్రవేశ, నిష్క్రమణ గేట్లను పరిశీలించారు. కల్యాణ వేదిక ప్రాంగణంలోని వసతి సముదాయం వద్ద ఉన్న జల ప్రసాదమును వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కల్యాణ వేదికకు నలువైపులా పచ్చదనానికి ప్రాముఖ్యత ఇచ్చేలా తీర్చిదిద్దాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు రోడ్డు ఇరువైపుల మొక్కలు పెంచాలని సూచించారు. కళ్యాణ వేదిక వద్ద విఐపిలు బస చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలన్నారు. కల్యాణ వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసే తాత్కాలిక వంటశాల స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అటు తర్వాత జేఈవో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, భక్తులకు సౌకర్యవంతంగా క్యూలైన్లు, వసతి షెల్టర్లు, సూచిక బోర్డులు, తాగునీటి సౌకర్యం, తదితర ఇంజనీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. రథం తిరిగే వీధులను, ముఖ్యంగా మాడ వీధుల్లో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా కటౌట్లు, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి అన్ని విభాగాల సిబ్బందిని డిప్యూటేషన్ పై నియమించాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాం కలుగకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు, నిపుణులైన వైద్య సిబ్బంది, మందులు, అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా నిరంతరాయంగా శ్రీరామనామం ప్రసారం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు ముందు 10 రోజులపాటు ప్రచార రథాల ద్వారా పరిసర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, బ్రహ్మోత్సవాల కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు.

స్వామివారి కల్యాణానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్నప్రసాదాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలిగించడానికి విరివిగా మజ్జిగ, తాగునీరు పంపిణీ చేయడానికి అవసరమైన కౌంటర్లు సిద్ధం చేసుకోవాలన్నారు. టీటీడీ విజిలెన్స్ అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని భద్రత, పార్కింగ్ ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల వాహన సేవలను భక్తులు వీక్షించేందుకు వీలుగా ఎల్.ఈ.డి స్క్రీన్ లు ఏర్పాటు చేయాలని, హిందూధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనము ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల వాహన సేవల ముందు హిందూ ధర్మ ప్రచార పరిషత్ భజన బృందాలచే ఆకట్టుకునేలా ప్రదర్శనలు ఉండాలని, అలాగే కల్యాణోత్సవం రోజున చక్కటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఒంటిమిట్ట ఆలయ పునఃనిర్మాణానికి కృషి చేసిన వావికొలను సుబ్బారావు రచించిన కీర్తనలను ముద్రించి, పుస్తకాలను భక్తులకు పంపిణీ చేయాలన్నారు. టీటీడీ ప్రజా సంబంధాల విభాగం ఆధ్వర్యంలో సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



# రఘునందన్ రావు దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీసీ నాయకులు

- టీఎంపిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాశబోయిన శేఖర్ ముదిరాజ్

**జయభేరి, గజ్వేల్, ములుగు :**



ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బీసీ బిడ్డ నీలం కవితకు ఎక్సపిషియన్ ఓటుతో అన్యాయం చేసిన మెదక్ ఎంపీ, బిజెపి నేత రఘునందన్ ను అడుగడుగున అడ్డగిస్తాం అంటూ బీసీ,నీలం మధు వర్గీయులు పేర్కొన్నారు.సిద్ధిపేట జిల్లా మండల పరిధిలోని వంటిమామిడిలో బిజెపి నేత,ఎంపీ రఘునందన్ దిష్టి బొమ్మను టీఎంపిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాశబోయిన శేఖర్ ముదిరాజ్,నీలం మధు వర్గీయులు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. అయితే ఇస్నాపూర్ మున్సిపాలిటీ పీఠం నీలం కవితకు దక్కకపోవడంపై నేతలు ఆందోళనలు చేపట్టారు. కాగా ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఒక్క వార్డు స్థానాన్ని కూడా గెలువని బిజెపి పార్టీ,రఘునందన్ రావు ఎక్సపిషియన్ ఓటుతో బీసీ బిడ్డకు అన్యాయం చేశారన్నారు. రాష్ట్రంలో బిజెపి బిఆర్ఎస్ పార్టీలు శత్రువులుగా పేర్కొంటూనే లోపల ఒక్కటిగా కలిసి ఉన్నారన్నారు. బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరించిన రఘునందన్ రావు పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే బీసీలపై బిజెపి చిత్తశుద్ధి ఏంటో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తెలపాలని డిమాండ్ చేశారు. బీసీల వ్యతిరేకి రఘునందన్ రావును బీసీలం అడుగడుగున అడ్డగిస్తాం అంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నిమ్మకాయల గణేశ్,శెట్టి బాలు,దాకూరి అర్జున్,మాచబోయిన మల్లేష్,ఆజీబాబా,డాకూరి నవీన్,మాచబోయిన ఎల్లం,బన్నీ,సంజయ్, పాల్గొనడం జరిగింది.



# ప్లాస్టిక్ వస్తువులు.. పర్యావసనాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు

**జయభేరి, చింతపల్లి :**

విలేజ్ రూలర్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులను సత్కరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ దేవరకొండ పట్టణంలో విలేజ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులను సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ సత్కరించారు. దేవరకొండ పట్టణంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగం దాని పర్యావసనాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలో పాల్గొన్న అందరికీ మెమొంటోళ్లు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వస్తువులను నివారిస్తూ సహజమైనటువంటి వస్తువులను వాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చల్లటి భాస్కరాచారి, డాక్టర్ లావుడియా భాష నాయక్, రెడ్డి కోటేశ్వర రావు,పున్న బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన విజ్ఞాన భారతి పాఠశాల విద్యార్థులు


- విద్యార్థులను అభినందించిన ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోనె హన్మంత్ రెడ్డి

**జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 18:**



సీఎం కప్ టోర్నమెంట్ లో భాగంగా జిల్లా స్థాయి పోటీల్లో తుంకుంట లోని విజ్ఞాన భారతి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఇందులో భాగంగా అండర్ 14 లాంగ్ టెన్నిస్ లో పి. ఆంజలీనా, ఏ. రాజీవ్ మైత్రి, అండర్ 16 వెయిట్ లిఫ్టింగ్ లో బి. రుద్ర ఆదిత్య, అండర్ 18 కోకో లో వి. హేమలత, జీ. నిహారికలు ఎంపికయ్యారు. కాగా వీరిని విజ్ఞాన భారతి గ్రూప్ ఆఫ్ స్కూల్ కరస్పాండెంట్ బి. జంగారెడ్డి మరియు ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోనె హన్మంత్ రెడ్డి లు అభినందించారు. విద్యార్థులు ఇలాగే రాష్ట్ర స్థాయిలో రాణించి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోనె సంగీత, పీఈటీ మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లన్న ను దర్శించుకున్న సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



**జయభేరి, మేడ్చల్ :**

కొరినకోర్కెలు తీర్చే దేవుడు గుండ్లపోచంపల్లి మల్లన్న అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలో జరిగిన శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని ప్రతి ఏటా సంతోషంగా జాతర ఘనంగా జరుపుకోవాలన్నారు.



# చంద్రమౌళీశ్వర స్వామికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూజలు

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మూసాపేట మండలం పోల్కంపల్లి లో చంద్రమౌళీశ్వర స్వామికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పూజలు నిర్వహించారు. స్వామి జాతర బ్రహ్మోత్సవాలలో సందర్భంగా ఆయన అక్కడికి వెళ్లి దేవాలయంలో జరిగిన పలు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఘనంగా స్వాగతం పలికి స్వామివారి ప్రసాదాన్ని పురోహితులు అందజేశారు. ఆయనపై అక్షింతలు చెల్లి ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి రక్షితని ఆశీర్వదించిన

- దుబాసి వెంకటస్వామి, కౌన్సిలర్



**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 18:**

1వ వార్డు కు చెందిన నేరేళ్ల సిందుజ రాజు గార్ల పుత్రిక రక్షిత మొదటి జన్మదినఓ సందర్భంగా జన్మదిన వేడుకలలో పాల్గొని చిన్నారి రక్షితనీ ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఒకటో వార్డు కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి. ఈ కార్యక్రమలో కౌన్సిలర్ తో పాటుగా పైండ్ల రవి, దుబాసి మధుకర్ , కందుకూరు విద్యాసాగర్, పున్నం సంపత్, నేరెళ్ళ రవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన చైర్మన్ ను సన్మానించిన మాజీ చైర్మన్



**జయభేరి, పరకాల, ఫిబ్రవరి 17:**

పరకాల మున్సిపల్ నూతన చైర్మన్ పావుశెట్టి సునీల్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మాజీ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ. మంగళవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీస్సులతో నూతనంగా ఎన్నుకోబడిన పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ ను మాజీ మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ ని హనుమకొండ లోని వారి స్వగృహంలో కలువగా చైర్మన్ సునీల్ కుమార్ ని సాధారణంగా ఆహ్వానించి వారిని శాలువతో సన్మానించి, ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ దంపతులు సోదా అనిత రామకృష్ణ, ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ బండి శ్రీధర్ పాల్గొన్నారు.

# ఈ టీనేజ్ లో తీసుకునే నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయి




**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 18 :**

ఇంటర్మీడియట్ టీనేజ్ లో తీసుకునే నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్ ,జూనియర్ కళాశాలలో వీడ్కోలు పార్టీని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీనేజ్లో విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని, రాబోవు కాలంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్, రోజా, మహేష్, నవనీత, సునీత, సత్య సిద్ధాంతిని ,సరిత, చంద్రారెడ్డి ,నవీన్, కార్తీక్ ,రమణ, భవాని ,మధు, సునీల్, రమేష్ రెడ్డి, శివరంజని, అరవిందు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## అతిథులకి అదిరిపోయే సర్‌ప్రైజ్‌లు

టాలీవుడ్‌లో మోస్ట్ లవబుల్ కపుల్ విజయ్ దేవరకొండరష్మిక మందాన పెళ్లి వేడుకలకు రంగం సిద్ధమైంది. ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని అందమైన నగరం ఉదయ్‌పూర్‌లోని ఓ అద్భుతమైన ప్యాలెస్‌లో వీరి వివాహం సన్నిహిత కుటుంబ సభ్యులు, అత్యంత ఆత్మీయుల సమక్షంలో జరగనుందని సమాచారం. అనంతరం మార్చి 4న హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ స్టార్ హోటల్‌లో భారీ రిసెప్షన్ నిర్వహించనున్నారు. ఇప్పటికే విజయ్ నివాసం వద్ద లైటింగ్ డెకరేషన్లు ఏర్పాటు చేశారు. పెళ్లి కార్డులు కూడా ఎంపిక చేసిన అతిథులకు పంపిణీ చేస్తున్నారు. అయితే ఈ పెళ్లి ఆహ్వాన పత్రిక ప్రత్యేకతే ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. సాధారణ కార్డు మాదిరిగా కాకుండా, ప్రత్యేకంగా డిజైన్ చేసిన ఒక లగ్జరీ బాక్స్‌లో ఆహ్వాన పత్రికను అందిస్తున్నారు. ఈ బాక్స్‌లో పెళ్లి కార్డుతో పాటు అతిథులకు సర్‌ప్రైజ్ గిఫ్ట్స్ కూడా ఏర్పాటు చేశారు. ఈ వెడ్డింగ్ కార్డ్ బాక్స్‌లో ఉన్న అంశాలు మరింత ఆసక్తికరంగా మారాయి. రష్మిక ప్రారంభించనున్న పెర్ఫ్యూమ్ బ్రాండ్‌కు చెందిన "నేషనల్ క్రష్" పేరుతో ఒక మినీ పెర్ఫ్యూమ్ బాటిల్‌ను అందిస్తున్నారు. అదనంగా చేతులు, కాళ్లకు ఉపయోగించే ఒక ఆయుర్వేదిక్ క్రీమ్‌ను కూడా చేర్చారు. విజయ్‌కు చెందిన ప్రసిద్ధ 'రౌడీ' బ్రాండ్ టీషర్ట్‌ను బాక్స్‌లో ప్రత్యేకంగా ఉంచారు. అంతేకాకుండా జీడిపప్పు ప్యాకెట్, ఒక స్వీట్ బాక్స్‌ను కూడా అందిస్తున్నారు. ఈ ప్రత్యేక వెడ్డింగ్ కార్డ్ బాక్స్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారి అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ లగ్జరీ బాక్స్‌కే చాలా ఖర్చు అయ్యి ఉంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక ఉదయపూర్‌లో జరగనున్న పెళ్లి వేడుకలు రాజసంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నట్టు సమాచారం. హైదరాబాద్ రిసెప్షన్‌కు టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్ ప్రముఖులు, రాజకీయ నాయకులు కూడా హాజరుకానున్నారని తెలుస్తోంది. మొత్తం మీద ఈ సెలబ్రిటీ వెడ్డింగ్ ఎలా ఉండబోతుందో అన్న ఆసక్తి అభిమానుల్లో రోజురోజుకు పెరుగుతోంది.

## డిటెక్టివ్ 'రాంబో' పాత్రలో?



సిద్ధు జొన్నలగడ్డకు గత రెండు చిత్రాలు అంతగా కలిసి రాలేదు. దీంతో ఆయన భారీ హిట్‌కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో 'ఏజెంట్ సాయిశ్రీనివాస ఆత్రేయ' ఫేమ్ ఆర్‌జేఎస్ స్వరూప్ దర్శకత్వంలో చేయబోతున్న చిత్రంపై ఎన్నో ఆశల్ని పెట్టుకున్నారు. అగ్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రానికి 'రాంబో' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు తెలిసింది. ఓ సాధారణ యువకుడు అనుకోని పరిస్థితుల్లో డిటెక్టివ్ ఏజెంట్‌గా మారితే ఏం జరిగిందన్నదే చిత్ర కథాంశమని, వినోదంతో పాటు సస్పెన్స్ ప్రధానంగా నడుస్తుందని సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలో సిద్ధు జొన్నలగడ్డ ఇప్పటికే 'డీజే టిల్లు' 'టిల్లు స్క్వేర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్స్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన లక్కీ బ్యానర్‌లో మరో హిట్ పక్కా దక్కుతుందనే నమ్మకంతో ఉన్నారు సిద్ధు జొన్నలగడ్డ.



## బాడీ షేప్ సీక్రెట్ ఈ వర్కవుట్స్..


ఇది కేవలం ఒక డ్యాన్స్ మాత్రమే కాదు, శరీరాన్ని ఉక్కులా మార్చే ఒక గొప్ప వ్యాయామం అని ఆమె నిరూపిస్తోంది. సామాన్యులకు ఇది కొంచెం కష్టంగా అనిపించినా, సరైన పద్ధతిలో చేస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆ గ్లామర్ బ్యూటీ మరెవరో కాదు.. జాక్వెలిన్ ఫెర్నాండెజ్. జస్లోక్ హాస్పిటల్ కు చెందిన ఫిజియోథెరపీ నిపుణులు చెబుతున్న ప్రకారం.. పోల్ డ్యాన్స్ అనేది ఒక అద్భుతమైన ఫిట్‌నెస్ డిసిప్లిన్. ఇది కేవలం వినోదం కోసం చేసేది కాదు, దీనివల్ల శరీరానికి అనేక లాభాలు కలుగుతాయి. ఇది శరీరంలోని మధ్య భాగాన్ని అత్యంత దృఢంగా మారుస్తుంది. చేతులు, కాళ్లు, భుజాల కండరాలకు మంచి వ్యాయామం లభిస్తుంది. శరీరం రబ్బరులా వంగేలా చేస్తుంది. దీనివల్ల కీళ్ల నొప్పులు తగ్గుతాయి. శరీర సమతుల్యతను పెంచి, మనం నడిచే తీరును మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది. సంగీతంతో కలిసి ఈ వ్యాయామం చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రతి వయసు వారు దీనిని ప్రయత్నించవచ్చని, ఇది శరీర అవగాహనను పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి, వారి వ్యక్తిగత ఎదుగుదలకు ఈ పోల్ డ్యాన్స్ ఎంతో దోహదపడుతుంది.

## నా అందం.. నా ఇష్టం



ఆ నటి మరెవరో కాదు.. అతిలోక సుందరి తనయ జాన్వీ కపూర్. సినిమా ఇండస్ట్రీలో ఎప్పుడూ 'పర్ఫెక్ట్'గా కనిపించాలనే ఒత్తిడి ఉంటుందని జాన్వీ అంగీకరించింది. సోషల్ మీడియా ప్రభావం వల్ల ప్రతి ఒక్కరూ ఇతరుల రూపం గురించి తీర్పులు ఇస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. సర్జరీల గురించి మాట్లాడుతూ.. "నేను ఎప్పుడూ ఏ విషయాన్నీ దాచాలని అనుకోను. మీకు ఏది సంతోషాన్నిస్తే అది చేయండి అనే తత్వం నాది. పర్ఫెక్ట్‌గా కనిపించాలనే ఆలోచనను యువతులకు నేను రుద్దాలనుకోవడం లేదు. మీరు ఎలా ఉండాలనుకుంటున్నారో అది మీ వ్యక్తిగత నిర్ణయం" అని జాన్వీ స్పష్టం చేసింది. ఆన్‌లైన్‌లో తనపై వస్తున్న కొన్ని వింతైన వార్తలను చూసి జాన్వీ నవ్వుకుంది. ముఖ్యంగా 'ఫెలోప్లాస్టీ' అనే పేరుతో కొందరు వైద్యులు చేస్తున్న వీడియోలపై ఆమె ఘాటుగా స్పందించింది. "నేను నా అందం కోసం ఏది చేసినా చాలా తెలివిగా, పద్ధతిగా, తక్కువ మోతాదులోనే చేశాను. ఇందులో నాకు మా అమ్మ మార్గదర్శకత్వం ఎప్పుడూ ఉండేది. ఒకవేళ నన్ను చూసి ఎవరో ఒక చిన్నారి కూడా ఇలాంటి పనులు చేయాలని ప్రయత్నించి ఏదైనా తప్పు జరిగితే అంతకంటే దారుణం మరొకటి ఉండదు. అందుకే ఇలాంటి విషయాల్లో పారదర్శకత ఉండాలని నేను కోరుకుంటున్నాను" అని జాన్వీ చెప్పుకొచ్చింది. ఈ షోలో పాల్గొన్న సీనియర్ నటి కాజోల్ కూడా జాన్వీ మాటలతో ఏకీభవించింది. తన కూతురు నైసా దేవగన్ పై కూడా ఇలాంటి విమర్శలే వస్తున్నాయని ఆమె గుర్తు చేసుకుంది. "నైసా, నేను కలిసి 25 సర్జరీలు చేయించుకున్నామని కొన్ని సైట్లు కథనాలు రాస్తున్నాయి. అసలు ఆ 25 పనులు ఏంటో నాకు అర్థం కావడం లేదు" అని కాజోల్ ఎద్దేవా చేసింది. దేవుడు మనల్ని ఒకలా సృష్టిస్తే, మనకు నచ్చినట్లు కనిపించడానికి మేకప్ ఉంది.. అది ఒక వ్యక్తిగత ఇష్టమని కాజోల్ అభిప్రాయపడింది.

## ఓటీటీలోకి ఎమోషనల్ థ్రిల్లర్ సిరీస్..



రాజీవ్ కనకాల, ఉదయభాను, వసంతిక, శ్రీరామ్ వెంకట్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు'. 'రెక్కీ', 'విరాటపాలెం' మేకర్స్ నుంచి రాబోతోన్న మరో ఇంట్రెస్టింగ్, క్రైమ్, థ్రిల్లర్ మూవీ 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు'. సౌత్ ఇండియా స్క్రీన్స్ బ్యానర్ మీద కె.వి. శ్రీరామ్ నిర్మించిన ఈ చిత్రానికి కృష్ణ పోలూరు దర్శకత్వం వహించారు. ఈ సినిమాని ఫిబ్రవరి 27 నుంచి జీ5లో స్ట్రీమింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేశారు. 'అమ్మకి ఏమైందో అని భయంగా ఉంది రమేషా' అనే డైలాగ్‌తో ట్రైలర్‌ను ఓపెన్ చేశారు. ఆ తరువాత కూతురి మీద తండ్రికి ఉన్న ప్రేమను చూపించారు. 'నాకు జాబ్ ఎక్కడ వచ్చిందో తెలుసా?'.. 'ఫస్ట్ జీతం రాంగానే తీసుకెళ్లి మా నాన్న చేతిలో పెట్టాలి' అని చెప్పే డైలాగ్‌తో కూతురికి తండ్రి మీదున్న ప్రేమను చూపించే ప్రయత్నం చేశారు. ఆ తరువాత కూతురు మిస్ అవ్వడం, పోలీస్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభమయ్యే సీన్స్‌తో ట్రైలర్ ఆద్యంతం ఇంట్రెస్టింగ్‌గా మారింది. 'కళ్ల ముందే ఏదో ఉంది.. కానీ నేను ఏదో మిస్ అవుతున్నాను.. నేను ఏం మిస్ అవుతున్నాను' అని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రెబెకా జోసెఫ్ పాత్రలో ఉదయ భాను చెప్పిన డైలాగ్స్‌తో చాలానే ట్విస్టులు సినిమాలో ఉన్నాయని అర్థం అవుతోంది. ఇక స్వాతి అనే అమ్మాయి ఎలా మిస్ అయింది? దీని వెనుకున్నది ఎవరు? హాస్టల్‌లో స్నేహితులు కారణమా? ఆఫీసులో గొడవలా? ఈ కేసులో తండ్రి పాత్ర ఏంటి? అనే పలు రకాల ప్రశ్నల్ని లేవనెత్తేలా ట్రైలర్‌ను అద్భుతంగా కట్ చేశారు. ఇక ఈ మిస్టరీలు తెలాలంటే ఫిబ్రవరి 27 వరకు ఆగాల్సిందే. జీ5లో ఈ మూవీని ఫిబ్రవరి 27 నుంచి స్ట్రీమింగ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ మూవీకి మైదాల శృతి మాటల్ని రాయగా.. శ్రీ రామ్ మద్దూరి నేపథ్య సంగీతాన్ని అందించారు. ముఖ్యంగా మరింత ప్రమోషనల్ కంటెంట్‌తో ఆడియెన్స్‌ను ఎంగేజ్ చేసేందుకు చిత్రయూనిట్ రెడీ అవుతోంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**